తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
శుక్రవారం 22 మార్చి 2024 పేజీలు 8



## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు

పార్లమెంట్ ఎన్నికలలో బి అర్ ఎస్ కు ఒక్క సీట్ రాదు

రైతులను తప్పకుండా ఆదుకుంటాం

ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం

జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు

నిజామాబాద్ ప్రతినిధి, ప్రజాజ్యోతి, మార్చి 21 :

మిగతా2లో..

# పార్లమెంట్ పై పాగా ఎవరిది.?







ఎవరికి వారే లెక్కలు వేస్తున్న అభ్యర్థులు

నిజామాబాద్ లో త్రిముఖ పోరు ఖాయం

ఉద్దండులే బరిలోకి

మోదీ ఫోబియాపై బిజెపి ప్రచారం

పాగా కోసం పట్టు

అత్యధికసార్లు గెలిచిన కాంగ్రెస్

ఒక్కసారికి పరిమితం అయిన బిజెపి, బిఅర్ఎస్





*నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరుగగా 11 సార్లు కాంగ్రెస్, మూడుసార్లు టీడీపీ, బిఅర్ఎస్, బిజెపి, స్వంత్రులు ఒకెక సారి గెలిచారు. అది నుంచి కాంగ్రెస్ తన అధిపత్యాన్ని కాపాడుకుంటు వస్తుంది. కానీ వరుసగా రెండుసార్లు అవకాశం కోల్పోయింది. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంధర్భంలో మధుయాస్కీ గౌడ్ విజయం సాధించారు. అ తర్వాత మొదటిసారి బిఅర్ఎస్, అ తర్వాత బిజెపిల జండా ఎగిరింది. 2024లో నిజామాబాద్ పార్లమెంట్ లో రసవత్తరమైన త్రిముఖ పోరు కొనసాగుతుంది. ఇప్పటికే బిజెపి, బిఅర్ఎస్ టికెట్లు కెటాయించగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు అనేది మల్లాగుల్లాలు పడుతున్నారు. కీలకంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బరిలో ఉంటారనే ప్రచారం కూడా ఉంది.*

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

### పార్టీల తీరిది...

గత మూడు పార్లమెంట్ ఎన్నికలను పరిశీలిస్తే వివరాలు ఇలా ఉన్నాయి. బిజెపి 2019లో మొదటిసారి మాజీ పీసీసీ డి.శ్రీనివాస్ తనయుడు డి. అరవింద్ జండా ఎగరవేసారు. అంతకుముందు తెలంగాణలో మొదటి పార్లమెంట్ లో ఎన్నికల్లో బిఅర్ఎస్ నుంచి కెసిఅర్ తనయ కల్వకుంట్ల కవిత విజయం సాధించారు. అంతకు ముందు అంటే 2009లో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాస్కీ గౌడ్ జండా ఎగరవేసారు. ఈ మూడు ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ఎన్నికల సరళిని పరిశీలిస్తే ఈ మూడు పార్టీల మధ్య పోరు నువ్వా నేనా అన్నట్లుగా కనిపిస్తుంది. మరోవైపు 2013లో జరిగిన సాదారణ ఎన్నికల సరళిని లెక్కలు వేసుకొని గెలుపు ధీమాతో ఉన్నారు. ఎవరికి వారే బలాబలాలను నిరూపించుకునేందుకు సిద్దం అవుతున్నారు.

మిగతా2లో..

# స్థానిక సంస్థలపై కాంగ్రెస్ కన్ను

ఛైర్మన్ గా రమేష్ రెడ్డి

ఆర్మూర్ లోనూ కాంగ్రెస్ పాగా

ఫలించిన వినయ్, మోహన్ ప్రయత్నం

ఆర్మూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ గా లావణ్య

## డిసిసిబిపై హస్తం జండా



(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

ప్రజాస్వామ్యంలో రాజకీయ అధికారం ఎవరికి గుత్తాధిపత్యం కాదు అనేది మరోసారి రుజువు అయింది. పదేళ్ల బిఅర్ఎస్ అధికారం కోల్పోవడం, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ




మిగతా4లో..

## అ సోసైటీలో అన్ని అక్రమాలే

సూత్రదారులేవరు.? పాత్రదారులేవరు.?

అ సిఈవోపై విచారణ నివేదిక ఏమైంది.

51సీ నోటీసుల సంగతి గాలికి

ఛైర్మన్ పాత్ర ఏంత

హెచ్ఆర్ పాలసీ జాబితాలో పేరు కోసమే.

(నిజామాబాద్ ప్రతినిధి - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)

అది మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్). అక్కడ జరిగిన అవినీతి అక్రమాలపై "దొంగలు ఏవరు.? దోశులు ఏవరు.?" అన్నట్లుగా తయారు అయింది. "దొంగనే దొంగ దొంగ అని అరిచినట్లు"గా ఉంది. ఒకరు ముప్పై ఏళ్లుగా ఒకే చోట పని చేసిన (ఉద్యోగి) వ్యక్తి.

మిగతా3లో..

## రాష్ట్ర కోపరేటివ్ లిమిటెడ్ కార్పొరేషన్ చైర్మెన్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు..



**రుద్రూర్, మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :**
రాష్ట్ర కోపరేటివ్ లిమిటెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ గా నియామితులైన మానాల మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ విఠలేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు...



**రుద్రూర్, మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో గురువారం ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రోజు ఉదయం నుండి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపద జంటలు హెూమ కార్యక్రమంలో పాల్గొని హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శ్రీశ్రీశ్రీ మధుసూదనంద స్వామి (శ్రీ క్షేత్రం నాచారం గుట్ట) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు ప్రవచనాలు ప్రసంగించారు. అదేవిధంగా ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాము శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు వీరేశం సెట్, గెంటిల సాయిలు, అడప సాయిలు, కర్క అశోక్, నూత్ పల్లి గణేష్, గెంటిల గంగాధర్, హనుమాన్ స్వాములు, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్‌పై పాగా ఎవరిది.?

**(మొదటిపేజీ తరువాయి..)**
ఇప్పటికే బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ జగిత్యాలలో ప్రధాని నరేంద్ర మోడీ సభతో ఎన్నికల సమర శంఖం పూరించారు. ఒకటి రెండు రోజుల్లో జగిత్యాల నుంచే మాజీ సీనియర్ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ బిఆర్ఎస్ నుంచి ఎన్నికల ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. ఇక మిగిలిన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అభ్యర్థిని ప్రకటించి రంగంలోకి వస్తుందో వేచి చూడాల్సిందే. ఈ తరుణంలో గత మూడు పార్లమెంట్ ఎన్నికల్లో అయా పార్టీలకు వచ్చిన ఓట్ల సరళిని పరిశీలిద్దాం.

### గత పార్లమెంట్ ఎన్నికల తీరు ఇది...

2019లో బిజెపి నుంచి ధర్మపురి అరవింద్ బిఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ నుంచి మధుయాస్కీ గౌడ్ బరిలో నిలిచారు. అయితే వారిలో బిజెపికి 4,80,584(45.22) రాగా బిఆర్ఎస్‌కు 4,09,709(38.55), కాంగ్రెస్‌కు 69,240(6.52) ఓట్లు మాత్రమే వచ్చాయి. 70,875 ఓట్లతో బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలిచారు. 2014 ఎన్నికల్లో బిజెపి నుంచి యెండల లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ నుంచి మధుయాస్కీ గౌడ్ పోటీ చేసారు. అయితే బిజెపికి 2,25,333(21.79) రాగా, బిఆర్ఎస్‌కు 4,39,307(42.49) ఓట్లతో కవిత గెలిచారు. కాంగ్రెస్ రెండో స్థానంలో 2,72,123(26.32) ఓట్లకు పరిమితం అయ్యారు. బిఆర్ఎస్‌కు 1,67,184 ఓట్ల మెజారిటితో కవిత గెలిచారు. బిజెపి మూడో స్థానంలో నిలిచింది. 2009లో బిజెపి నుంచి డాక్టర్ బాపురెడ్డి, కాంగ్రెస్ నుంచి మధుయాస్కీ గౌడ్, బిఆర్ఎస్ నుంచి బిగాల గణేష్ గుప్త బరిలో నిలిచారు. బిజెపి పార్టీకి 1,13,756(12.79) ఓట్లతో మూడో స్థానంలో ఉండగా 2,36,117(26.54) ఓట్లతో బిఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాస్కీ గౌడ్ 2,96,504(33.33) ఓట్లు రావడంతో 60,390 ఓట్లతో గెలిచారు. వరుసగా మూడు ఎన్నికల ఓట్ల లెక్కల ప్రకారం బిజెపి 8,19,673 రాగా బిఆర్ఎస్‌కు 10,85,130, కాంగ్రెస్‌కు 6,37,867 ఓట్లు వచ్చాయి. ఈ లెక్కన బిజెపి, బిఆర్ఎస్‌కు ఓట్ల సంఖ్య ఎక్కువగా ఉంది. కానీ అందుకు భిన్నంగా ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ ఖాతాలో పడుతుందనే నమ్మకంతో ఉన్నారు. అంతకు మించి బిజెపి ఇప్పటికే గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో అందరికంటే ముందుగానే దూసుకుపోతున్నారు.

*తరువాయి భాగంలో...: అసెంబ్లీ ఎన్నికల్లో అ పార్టీకి ఓట్లు అత్యధికం... ఈ ఎన్నికల్లో బిసి ప్రయోగం ఫలించేనా... నిజామాబాద్ పార్లమెంట్‌లో లెక్కల తీరిది..*

| సం..ం | - బిజెపి | - బిఆర్ఎస్ | - కాంగ్రెస్ |
|---|---|---|---|
| 2019 | -4,80,584(45.22) | - 4,09,709(38.55) | - 69,240(6.52) |
| 2014 | - 2,25,333(21.79) | - 4,39,307(42.49) | - 2,72,123(26.32) |
| 2009 | - 1,13,756(12.79) | - 2,36,117(26.54) | - 2,96,504(33.33) |
| | మొత్తం- 8,19,673 | - 10,85,130 | - 6,37,867 |

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు

**(మొదటిపేజీ తరువాయి..)**
ఉల్టా చోర్ కొత్వాల్ కు డాంటే అన్నట్లు బీఆర్ఎస్ నాయకులు అది అమలు చేయలేదు. ఇది అమలు చేయలేదు అని అధికార కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు. ఇటీవల ఉమ్మడి జిల్లాలో అకాల వర్షం వలన నష్టపోయిన రైతులను , పంట పోలాలను బుదవారం జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. సాయంత్రం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతు...బిఆర్ఎస్ పార్టీ వారు ఇంత గీ పెట్టినా బీఆర్ఎస్ పార్టీ ఖాళీ ఖావడం ఖాయం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుంది. ఒక్క సీట్ కూడా గెల్సుడు గగనమే అని పేర్కోన్నారు. రానున్న రోజుల్లో ఆ పార్టీ మూతపడుతుంది ఇప్పటికే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు అని తెలిపారు. అకాల వర్షాల వలన పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిని రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు, నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. రైతు సోదరుల ఆత్మైస్థైర్యం దెబ్బతినొద్దని ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి పంట నష్టంపై సర్వే



చేయాలని అధికారులను ఆదేశించారని, పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కరువు వచ్చిన, వరదలు వచ్చిన, అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న గత పదేళ్లలో ఏనాడు కూడా పంట నష్టం కింద సాయం చేయలేదు. రైతులను ఆదుకోలేదు. కనీసం పంట నష్టంపై నివేదికలు కూడా తెప్పించలేదు అని గుర్తు చేశారు. రైతు భరోసా పథకం ద్వారా 3.5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే రూ. 4295 కోట్లు నగదు బదిలీ చేశామన్నారు. 69.86 లక్షల రైతులకు గాను 58.66 లక్షల మంది రైతులకు రైతు భరోసా నగదు బదిలీ చేశాం. మిగిలిన రైతులకు కూడా వారం రోజుల్లో డబ్బులు వారి ఖాతాల్లో వేస్తాం అని తెలిపారు. ఓ పక్కన రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటూనే మరోవైపు మూడు నెలల స్వల్ప కాలంలోనే ఆరు గ్యారంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 30 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం, ఒకటో తారీకునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి 8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయిన, అధిక వడ్డీ భారమైన ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్నాం అని మంత్రి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు,చైర్మన్ కోపరేటీవ్ యూనియన్ కార్పోరేషన్ లిమిటెడ్ మానాల మోహన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా, ఆర్. భూపతి రెడ్డి , ఉర్దు అకాడమి చైర్మెన్ తాహేర్ బిన్ హందాన్, బాన్సువాడ ఇంఛార్జి రవీందర్ పాల్గొన్నారు

## NSUI ఆవిర్భావ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి :**
తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (NSUI) 53వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ ప్రొఫెసర్ కనకయ్య సార్ గారి ఆధ్వర్యంలో ఈ కరపత్రంను ఆవిష్కరించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యక్షులు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలో NSUI 53వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలో క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకుల అధ్యక్షులు డాక్టర్ దత్త హరి గారు యూనివర్సిటీ పరిశోధక సంఘం అధ్యక్షులు పుప్పాల రవి గారు మరియు విశ్వవిద్యాలయ NSUI నాయకులు A.రాజేందర్ B.నిరంజన్ G.అశ్విన్ M. విజయ్ M.ఉదయ్ CH.మహేష్ A.అభినయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# అ సొసైటీలో అన్ని అక్రమాలే

(మొదటిపేజీ తరువాయి..)

మరోకరు నాలుగేళ్లు పని చేస్తున్న (ప్రజాప్రతినిధి) వ్యక్తి కాగా ఎవరు ఏంత అవినీతికి పాల్పడ్డారు. ఎవరిపై ఏంత దోచుకున్నారు అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఒకరు స్వచ్ఛంధంగా పదవికి రాజీనామా చేసారు. మరోకరు అవినీతి ఆరోపణలు ఎదుర్కోని మరోచోటికి బదిలీ చేయబడ్డారు. కాగా ఇప్పటికే సదరు అధికారికి నోటీసులు సైతం జారీ చేసి విచారణ చేసారు. విచారణ పూర్తి అయిన నివేదిక జిల్లా కో ఆపరేటివ్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉంది. కానీ కాంట్రాక్టు పద్దతిపై ఒకేచోట పని చేసిన సదరు అధికారికి హెచ్‌ఆర్ పాలసీలో ఉద్యోగం కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఉత్తమ అధికారిని అని చెప్పించుకోవడానికి కొత్త తాతంగానికి తెర లేపారు. ఏందుకంటే ఉద్యోగం నుంచి ఇప్పటి వరకు అంటే అక్కడి నుంచి బదిలీ అయిన వరకు ఒకేచోట పని చేసిన ఘనత. సరిగ్గా సుమారు ఆరు మాసాల క్రితం నిజామాబాద్ పిఎసిఎస్‌కు వచ్చి పని చేస్తున్నారు. అంతకు ముందు విచారణ పేరుతో సెలవులో ఉన్నారు. అయితే ఇక్కడ వీరిద్దరిలో అవినీతి అక్రమాలకు పాల్పడింది ఏవరు.? ఏందుకు ఇప్పుడే ఈ తాతంగాన్ని తెరపైకి తెచ్చారు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఆ డిసివో చేసింది ఏమిటీ..?

ప్రస్తుతం అవినీతి ఆరోపణలు ఎదుర్కోంటున్న మాజీ డిసివో సింహాచలం మాక్లూర్ సొసైటీలో ఏ మేరకు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. అ డిసివోకు మాక్లూర్ సొసైటీ ఛైర్మన్ లక్ష్మి తనయుడు రంజీత్ ఏ మేరకు సహకరించారు అనేది విచారణలో తెలాల్సి అవసరం ఉంది. కానీ అంతకు ముందే మాక్లూర్ సొసైటీ సీఈవోగా ఏళ్ల తరబడి పని చేసిన విష్ణు అలియాస్ విష్ణువర్ధన్‌పై వచ్చిన ఆరోపణలు, విచారణ నివేదికలు ఏమయ్యాయి. వాటిపై గతంలో విచారణ చేసిన అధికారులు అ నివేదికలను ఏం చేసారూ అనేది మాజీ డిసివో సింహాచలం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఏందుకంటే ఉద్యోగం వదులుకోని వెళ్లాల్సిన సీఈవో సెలవుపై వెళ్లి నిజామాబాద్ సొసైటీలో ఏందుకు చేరారు. అంటే అయనపై జరిగిన విచారణ నివేదికలు అన్ని బుట్టదాఖలు అయ్యాయి. లేక డీసీవో సింహాచలం వాటిని మాయం చేసారా అనేది



ఇప్పుడు లెక్కలు తెలాల్సి ఉంది. అలాగే ఇలా 51సి విచారణ పూర్తి అయిన తర్వాత వాటిపై చర్యలు లేకుండా ఏలా మరోచోట ఉద్యోగం చేస్తున్నారనేది ప్రశ్నార్ధకంగా మారింది. చిక్లీలో బోరువెల్ రూ.24 వేలు, కట్టని గోదాంకు కట్టినట్లు లేపిన బిల్లులు రూ.7.58 లక్షలు, 2018-19, 2019-20లో వచ్చిన కోనుగోలు కేంద్రం కమిషన్ రూ.9 లక్షలు, ముగ్గురు రైతులు రుణాలు తీసుకొని సొసైటీకి తిరిగి చెల్లించిన రూ.3 లక్షలు ఏందుకు సొసైటీ ఖాతాలో జమ కాలేదు. కానీ చెల్లించినట్లు అ రైతుల వద్దకు రసీదులు ఏలా వచ్చాయి. సొసైటీ కోనుగోలు కేంద్రాల ఖర్చుల నిమిత్తం రూ.25 లక్షలు ఖర్చు చేసానని, అందుకు వడ్డీ రూ.4 లక్షలు అయినట్లు లెక్కలు చూపి రూ.29 లక్షలు నోక్కేసిన లక్షల లెక్కలు ఏందుకు బయటకు రాలేదు. 2014లో చీక్లి, గుంజ్లీ, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులు భూమి సేకరణ చేసి గోదాం నిర్మాణాలకు అవకాశం ఇస్తే అక్కడ ఏలాంటి గోదాం నిర్మాణం జరగాక పోయిన రూ.7.50 లక్షలు బిల్లులు ఏవరు లేపారు. లేపిన సోమ్ములు ఎవరేవరు పంచుకున్నారు. ఇకపోతే బంగారం తాకట్టు (డిపాజిట్) స్కీమ్‌లో సొసైటీలోని బంగారాన్ని బయట తాకట్టు పెట్టి తక్కువ వడ్డీ డబ్బులు తెచ్చి ఎక్కువ వడ్డీకి అప్పులు ఏలా ఇచ్చారు. సొసైటీ నిబంధనాల మేరకు తాకట్టుకు వచ్చిన బంగారం బయటకు రాకూడదు. కానీ ఇలా బయట పెట్టి సొసైటీ సీఈవో నుంచి జిల్లా స్థాయి వరకు ముఖ్యంగా ఆడిట్ అధికారులకు, జిల్లా కార్యాలయం విచారణ అధికారులు ఏంతెంత ముట్టజెప్పారు అనే లెక్కలు తెలాల్సి ఉంది. ఇకపోతే మాక్లూర్ మండలంలోని ఓ హైస్కూల్ ప్రధానోపాధ్యాయునికి రూ.3 వడ్డీకి రూ.10 లక్షలకు పైగా అప్పు ఇచ్చింది ఏవరు.? ఏందుకు ఇచ్చారు. వారి ద్వారా చేకూరిన ప్రయోజనం ఏమిటీ.? వీటిపై డిసివో సింహాచలం విచారణకు ఆదేశించి 51సీ సెక్షన్‌లో విచారణ చేయించారు. కానీ విచారణ చేసిన అధికారి డిసివోకు ఏం నివేదిక ఇచ్చారు. దానిపై ఇంత వరకు ఏందుకు చర్యలు తీసుకోలేదు అనేది అంతుచిక్కని విషయం. ఈ విషయంలో డిసివో సింహాచలం పాత్ర ఏమిటీ.? నివేదిక ఏక్కడ ఉంది.? రెండేళ్లుగా ఏందుకు చర్యలు తీసుకోలేదు అనేది ఇప్పుడు కొత్త డిసివో శ్రీనివాస్‌కు సవాల్‌గా మారింది.

## తెరపైకి వచ్చిందిలా..?

సంవత్సరమున్నర తర్వాత ఈ విషయాలు ఏందుకు ఇంత హాట్ టాపిక్‌గా మారింది.? అంటే ఇక్కడే అసలు రహస్యం దాగి ఉంది. ఇటీవల మాజీ డిసివో సింహాచలంపై విచారణ చేపట్టేందుకు హైదరాబాద్ కేంద్ర కార్యాలయం నుంచి విచారణ కమిటీ నిజామాబాద్ వచ్చింది. ఈ కమిటీలో కీలక పాత్ర పోషించే ఓ అధికారి మెప్పు పొంది హెచ్‌ఆర్ పాలసీ జాబితాలో పేరు కోసం మాక్లూర్ మాజీ సిఈవో విష్ణు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి మాక్లూర్ సొసైటీలో జరిగిన సేక్షన్ 51సీ విచారణపై క్లియరెన్స్ రావాల్సి ఉంది. దీనిని నుంచి తప్పించుకునేందుకు కొత్త నాటకానికి తెర లేపారు. అదే సేక్షన్ 51సీ విచారణ పూర్తిగా తప్పుల తడక అని, అన్నింటిని డిసివో ఖాతాలో వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. విచిత్ర విషయం ఏమిటంటే... డిసివో సింహాచలం పైనే లెక్కకు మించిన అవినీతి ఆరోపణలు రావడం, వాటిపైనే విచారణ పూర్తి కాకముందే కొందరు సిఈవోలు తమ తప్పులను అటువైపు నెట్టివేసే పనిలో పడ్డారు. అందులో భాగంగానే మాక్లూర్ పంచాయతీ సైతం తెర మీదకు రావడం ఇప్పుడు కో ఆపరేటివ్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. మాక్లూర్ సొసైటీ సీఈవో విష్ణుపై వచ్చిన ఆరోపణల విచారణ నివేదిక బయటకు వస్తే కానీ అసలు మాక్లూర్ సొసైటీలో ఏం జరిగిందనేది బయట పడనుంది. ఇందుకు ఇందులో దొంగలు ఏవరు.? అవినీతికి పాల్పడింది ఏవరనే లెక్కలు తెలానున్నాయి. ఈవిషయమై సీఈవో విష్ణును వివరుణ కోరెందుకు ఫోన్‌లో సంప్రదించగా అయన స్పందించలేదు.

## తరువాయి భాగంలో...:-

సమావేశాలు ఫూల్... సంతకాలు నిల్... అసలు దోశు లకు శిక్ష పడేనా.? బంగారు వ్యాపారి "జయసింహా" సొసైటీలో ఉన్న బంగారం ఏంత.? ఆధారాలతో మీ ముందుకు..

# సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి.....



**రుద్రూర్, మార్చ్ 21(ప్రజా జ్యోతి):** సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని డి ఎల్ పి వో సాయిబాబా అన్నారు. గురువారం రుద్రూర్ మండల కేంద్రంలో ఇంటి పన్నులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డి ఎల్ పి వో సాయిబాబు ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి పన్ను చెల్లించి అధికారులకు సహకరించాలని కోరారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పనులను వసూలులు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి ఎంపీవో సాయిలు, పంచాయితీ ఈవో గంగాధర్, పంచాయతీ కారోబార్ గంగారాజు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి ఎంపిక



**సిరికొండ, మార్చ్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** యాదాద్రి భువనగిరి జిల్లాలోని అలైర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23 మరియు 24 తేదీలలో జరిగే 8వ రాష్ట్రస్తాయి అండర్ -14, సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. పాఠశాలకు చెందిన పి.వర్షిత్ ఈ నెల 11న ఆర్మూర్ లో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్తాయి పోటీలకు ఎంపికయ్యాడు.గురువారం స్థానిక పాఠశాలలో వర్షిత్ ను పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ..... క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని రాష్ట్రస్తాయి పోటీలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజు అపరాధ రుసుము గడువు 15-04-2024

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 21:** తెలంగాణ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల పరిధిలోని బి. ఎ ./ బీ.కాం./ బీ. ఎస్సీ./ బి బి ఏ కోర్సులకు రెండవ, నాలుగవ మరియు ఆరవ, సెమిస్టరు రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షలకు ఫీజు తేదీ అపరాధ రుసుముతో పొడిగించినైనది. ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 15-04-2024 వరకు ఉండగా 100 రూపాయల అపరాధ రుసుముతో 16-04-2024, రూ 500 అపరాద రుసుము 18-4-2024 వరకు 1000 రూపాయల రుసుం తో 19-04-2024 వరకు మరియు 2000 రూపాయల తో 20-04-2024 తేదీ వరకు చెల్లించుటకు అవకాశం కలదని పరీక్షల నియంత్రణాధికారిని ఆచార్య. ఎం.అరుణ గారు తెలియజేసినారు. పూర్తి వివరాలకు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లను సంప్రదించగలరు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలంగాణ విశ్వవిద్యాలయం వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలియజేశారు.

# అమెరికా నుండి విచ్చేసిన అనుభవజ్ఞులైన డా॥. కార్లటన్ బ్రూస్ స్మిత్ గారి ఆధ్వర్యంలో జి జి హెచ్ లో క్లబ్ ఫుట్ (వంకర పాదాలు) వ్యాధిపై శిక్షణ కార్యక్రమం.

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 21:** జిజిహెచ్ నిజామాబాద్ నందు ఎముకల విభాగం నందు అమెరికా నుండి విచ్చేసిన అనుభవజ్ఞులైన డా॥. కార్లటన్ బ్రూస్ స్మిత్ గారి నేతృత్వంలో పిల్లలలో పుట్టుక తో లోపం గా ఉండే క్లబ్ ఫుట్ (వంకర పాదాలు)వ్యాధి సమస్యలు మరియు చికిత్స విధానాలను ఎముకల విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్స్, పిజీలు మరియు నోస సభ్యులకు క్లుప్తంగా ఆచరణాత్మకంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సదస్సులో సుమారు 50 మంది వైద్యులు పాల్గొన్నారు. ఎముకల విభాగపు విభాగాధిపతి డా॥. ఎం నాగేశ్వరరావు & ప్రొఫెసర్ డా॥ పి ఎల్ శ్రీనివాస్ మరియు ఆధ్వర్యంలో, డా. కిరణ్ కుమార్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా॥ ఇందిరా ప్రిన్సిపాల్ వైద్య కళాశాల, డా॥. ప్రతిమరాజ్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ నరేంద్ర కుమార్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ మరియు ఇతరులు పాల్గొన్నారు...



# శ్రీనిధి రుణాలను మార్చి చివరివరకు పూర్తి చేయాలి

**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 21 :** మహిళా సమైక్యలోని సంఘాలకు శ్రీనిధి రుణాలను అందించి ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని డిపిఎం సంధ్యారాణి, శ్రీనిధి రీజినల్ మేనేజర్ రాందాస్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో సమావేశాన్ని మహిళా మండల అధ్యక్షురాలు లక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని మహిళలకు ప్రతి ఒక్కరికి సంఘంలో ఉన్నవారికి శ్రీనిధి రుణాలను పూర్తిస్థాయిలో అందించాలని, మండలానికి కేటాయించిన శ్రీనిధి రుణాలను మార్చ్ నెల చివరి నాటికి టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం రుణాలను అందిస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిడిఓ మాధవరావు, ఏపీఎం చిన్నయ్య, ఐకెపి సీసీలు భాస్కర్, శ్యామల, కృష్ణ, రాజయ్య, సునీత, శివకుమార్, వివిధ గ్రామాల మహిళా సమైక్య సభ్యురాలు, సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షల రివాల్యుయేషన్ తేదీ ప్రకటన

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి మార్చ్ 21:** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ సి.బి.సి.ఎస్ ఒకటవ, మూడవ, ఐదవ, సెమిస్టర్ రెగ్యులర్ మరియు రెండవ, నాలుగవ, ఆరవ, సెమిస్టర్(బ్యాక్ లాగ్స్) పరీక్షలు రాసిన విద్యార్థులకు రివాల్యుయేషన్ కొరకు తేదీ28-03-2024 నుండి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

రివాల్యూషన్ ఫీజు వివరాలు

1 రివాల్యుయేషన్ ఒక పేపర్ కు :500/- రూపాయలు

2. రికౌంటింగ్ ఒక పేపర్ కు :300/ రూపాయలు

3. రివాల్యుయేషన్ / రికౌర్టింగ్ కొరకు ఫామ్ కొరకు :25/ రూపాయలు ఉంటుందని పరీక్షల నియంత్రణ అధికారిని ఆచార్య ఏం. అరుణ గారు తెలియజేయడం జరిగింది పూర్తి వివరాల కోసం మా వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమి చైర్మెన్ ను కలిసిన బి.సీ ఐక్యవేదిన రాష్ట్ర యువజన కర్యదర్శి



బోధన్ ,,,మార్చ్ 21(ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మెన్ గా నియమితులు అయిన శ్రీమతి డాక్టర్ పుంజాల అలేఖ్య వినయ్ కుమార్ గారికి వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శాలువా అందచేసి ,, శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లలితకళ పీఠాధిపతి, వర్సిటీ రిజిస్ట్రార్గా పని చేశారని ,30 ఏళ్లుగా తెలుగువర్సిటీ లోని నృత్యశాఖలో అధ్యాపకులుగా పని చేస్తూ అంతర్జా తీయ స్థాయిలో కళాకారులను తయారు చేశారు అని వారి సేవలు నాట్య ,ప్రజలకు అవసరమని అన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఆర్డిఓ



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 21 : తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన నటువంటి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ తనిఖీ చేశారు. గురువారం రెంజల్ మండలంలోని కందకుర్తి చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఇరు రాష్ట్రాల మధ్య అక్రమ డబ్బు, మద్యం రవాణాలను అరికట్టేందుకై చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీవో తెలిపారు. ఎవరైనా కోడ్ ఉల్లంఘనకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట తాహసిల్దార్ ఎంఏ కలీం, ఆర్ ఐ రవికుమార్, కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థలపై కాంగ్రెస్ కన్ను

(మొదటిపేజీ తరువాయి..)

స్థానిక సంస్థలపై కన్నేసింది. దీని కోసం స్థానిక సంస్థలలో అవిశ్వాసాల మంత్రాలను ప్రయోగిస్తు బిఆర్ఎస్ జండాను దించి కాంగ్రెస్ జండాలను ఎగరవేస్తున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కీలకమైన డిసిసిబి బ్యాంకు చైర్మన్ భాస్కర్రెడ్డిని దించి కాంగ్రెస్లో చేరిన వైస్ చైర్మన్ రమేష్రెడ్డికి చైర్మన్ పదవి కట్టపెట్టారు. అలాగే ఆర్మూర్లోనూ అదే మంత్రం ప్రయోగించి ఫలించారు. ఇలా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలపై పట్టు సాధించుకునే పనిలో పడింది. బోధన్ మున్సిపాలిటీతో పాటు నిజామాబాద్ నగర మేయర్ పీఠంపై కాంగ్రెస్ దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రయోగం మొదలు పెట్టేలా ఇప్పటి నుంచి ప్రచారం ఊపందుకుంది.

### పదేళ్లకు తిరగబడిన కథ...

రాజకీయాలలో శాశ్వత శత్రువులు ఉండరు... శాశ్వత మిత్రులు ఉండరు... అనే నానుడి ఏలా ఉన్నా సరిగ్గా పదేళ్ల కిందట జరిగిన కథ ఈరోజు పునరావృతం కావడం విశేషం. అనాడు బిఆర్ఎస్ మంత్రి స్థానంలో ఉన్న పోచారం శ్రీనివాస్రెడ్డి అప్పటి డిసిసిబి చైర్మన్ పట్వారీ గంగాధర్ను అనుహ్యంగా కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్లోకి మార్చి పాగా వేసారు. ఇన్నేళ్లకు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్రెడ్డి పావులు కదిపి అదే పరిస్థితిని తిరిగి పోచారం శ్రీనివాస్రెడ్డి తనయుడు భాస్కర్రెడ్డి చైర్మన్ పీఠం నుంచి దింపి కాంగ్రెస్లో చేరిన వైస్ చైర్మన్ రమేష్ రెడ్డికి కట్టబెట్టారు. ఇదిలా ఉంటే స్పీకర్గా మంత్రిగా తిరుగులేని అధిపత్యం చేలాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు భాస్కర్ రెడ్డి అంతకు రెండింతలుగా వ్యవహరించారు. దీనికి తోడు నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్గా అవకాశం వచ్చినప్పటికి డైరెక్టర్లకు కనీస మర్యాదలు ఇవ్వకపోవడం, ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. పలుమార్లు డైరెక్టర్లు, అధికారులు సూచించిన పట్టించుకున పాపాన పోలేదనే ఆరోపణలు కూడా మొండిగా ఉన్నాయి. ఇలా మూడున్నర సంవత్సరాలకు పైగా డైరెక్టర్లు నెట్టుకు వచ్చారు. ఎట్టకేలకు 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో డైరెక్టర్లు పావులు కదిపి వైస్ చైర్మన్ రమేష్రెడ్డి చక్రం తిప్పారు. మూకుమ్మడిగా కాంగ్రెస్లో చేరి భాస్కర్రెడ్డి చైర్మన్ పీఠం కదిలించారు. ఇలా ఎట్టకేలకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలో పడింది. ఇంచార్జి చైర్మన్గా రమేష్రెడ్డిని నియమించారు. ఈనెల 26న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పూర్తికాలం చైర్మన్గా నియమించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకున్నట్లే.

### చేయి కలిపిన ఆర్మూర్ కౌన్సిలర్లు...

ఆర్మూర్ మున్సిపాలిటిపై కాంగ్రెస్ జండా ఎగరవేసారు. నాలుగు నెలలుగా నానుతున్న ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎవరు అనేది అంశానికి ముగింపు పలికి గురువారం నిర్వహించిన సమావేశంలో ఆర్మూర్ 23వ వార్డు కౌన్సిలర్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ను మున్సిపల్ చైర్ పర్సన్గా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేత పి. వినయ్కుమార్రెడ్డి పావులు కదిపారు.

ఆర్మూర్లోని 23 మంది కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకొని చక్రం తిప్పారు. గతంలో నుంచి నానుతున్న చైర్మన్ పీఠంపై గురి పెట్టి మరి పావులు కదిపారు. వినయ్కుమార్తో పాటు డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్రెడ్డి కలిసి ఆర్మూర్ మున్సిపాలిటిపై దృష్టి పెట్టారు. ఇదిలా ఉంటే సంగీత శ్రీనివాస్, లావణ్యశ్రీనివాస్ మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోరు సాగింది. దీంతో కూడా కొంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పాడ్డాయి. నిజామాబాద్లోని ఓ ప్రైవేట్ హోటల్లో బస చేసిన కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. దీంతో చివరకు లావణ్య శ్రీనివాస్కు అవకాశం దక్కింది. ఇలా గురువారం ఆర్మూర్ ఆర్డివో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు చైర్ పర్సన్ ఎంపికపై సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. 36 మంది కౌన్సిలర్లలో బిజెపి కౌన్సిలర్లు మీనహించి మిగిలిన వారు సమావేశానికి హాజరు అయ్యారు. మెజారిటీ సభ్యులు లావణ్య శ్రీనివాస్ను మున్సిపల్ చైర్ పర్సన్గా ఎంపిక చేసారు. ఎట్టకేలకు ఆర్మూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జండా ఎగిరింది.

# ఐటీ హబ్ ను సందర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్,21:** ఇందూర్ నగరం బైపాస్ లో గత ఎనిమిది నెలల క్రితం ప్రారంభించిన ఐటీ హబ్ ను మొదటిసారిగా నిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారుని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ధన్ పాల్ గారు మీడియా తో మాట్లాడుతు గత ప్రభుత్వం మాజీ ఐటీ మంత్రివర్యులు కేటీఆర్ ప్రారంభించిన నిజామాబాదు ఐటి హబ్, కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించి, ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో నిర్మించిన గత పాలకులు దృష్టి పెట్టకపోవడంతో కంపెనీలను తీసుకురావడంలో విఫలం అయ్యారని,671 సీటింగ్ కెపాసిటీ ఉన్న ఈ ఐటీ హబ్ లో 313 మాత్రమే పూర్తి అయినవి అని ఇంకా 368 ఖాళీలు ఉన్నాయని తెలిపారు,రాబోయే రోజుల్లో తప్పకుండ ఐటి హబ్ పైన ప్రతేక దృష్టి పెట్టి టాప్ కంపెనీలతో మాట్లాడి నిజామాబాదు మన ఐటి హబ్ కు తీసుకొచ్చే విధంగా



కృషి చేస్తానని, ప్రస్తుత ఐటి మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఐటి హబ్ అభివృద్ధికి,అలాగే ఇక్కడ ఉన్న నిరుగ్యోగులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, డిగ్రీ, బి టెక్ చదువుతున్న,పూర్తి చేసిన నిరుద్యోగులు టాస్క్ ద్వారా ఐటీ, నాన్ ఐటీ రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తీసుకొని ఉపాధి అవకాశాలు పొందొచ్చాని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఐటి హబ్ యాజమాన్యం, ఉద్యోగులు రాత్రి పని చేసే వారికి బస్సు సౌకర్యం కావాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా డిపో మేనేజర్ కి మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్స్, ఇల్లెందుల మమతా ప్రభాకర్,పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్,మాయావర్ సావిత రాజ్,మీసేవ శ్రీనివాస్, మెట్టు విజయ్,మండల అధ్యక్షులు, గడ్డం రాజు, బీజేపీ నాయకులు, భాస్కర్, పవన్ ముందద,ఆనంద్,రాజేందర్, కృష్ణ, హరీష్, సాయి, బాబీ సింగ్,కోవా రమేష్,రంజిత్, సాయిరామ్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 20 :** పోషక ఆహార వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ జానకి తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాలలో పరిధిలోని చిన్నారులకు అన్నప్రాసరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ, బాలింతలు, చిన్నారులకు పోషక ఆహారాలతో కూడినటువంటి ఆహారాలను తీసుకోవాలని అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల బరువులను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని వారి బరువులకు తగినంగా ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ చేసిన పోలీసులు




**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 21 :** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని చెక్ పోస్ట్ వద్ద మరియు సాటాపూర్ చౌరస్తా మరియు తాసిల్దార్ చౌరస్తాలలో వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహనాలలో ప్రయాణికులు 50 వేలకు రూపాయలకు మించి తీసుకపోరాదని, వాటికి సంబంధించిన ఆధారాలను ఉంచుకొని ప్రయాణించాలన్నారు. అక్రమంగా మద్యం, డబ్బు రవాణా చేసినట్లయితే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఈ తనిఖీ నిర్వహణలో కానిస్టేబుల్ శ్రీనివాస్, శంకర్ రెడ్డి, ఓడ్డేన్న తదితరులు ఉన్నారు.